# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

గురువారం 4 జూలై 2024 పేజీలు 8


మన్‌భూమ్ కన్‌స్ట్రక్షన్ నిర్వాహకులతో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిషనర్ రంగనాథ్ ఐపీఎస్..



# మన్‌భూమ్ కన్‌స్ట్రక్షన్‌లో ..!

# విజిలెన్స్ కమిషనర్ రంగానాథన్ ఐపీఎస్

## తక్షణమే నిర్మాణ పనులు నిలిపి వేయాలని ఆదేశాలు..

- గాజులరామారం పరికి చెరువు సర్వే నెం.299, 300, 301, 298, 295 ఆక్రమణ..!
- పరికి చెరువులో మన్‌భూమ్ అక్రమ నిర్మాణాలు..
- రాత్రి సమయాల్లో నిర్మాణ పనులు..
- విజిలెన్స్ అండ్ ఎన్‌పోర్స్‌మెంట్ కమిషనర్ రంగనాథ్ ఐపీఎస్ బుధవారం మన్‌భూమ్ సందర్శన..
- కమిషనర్ వెంట కుత్బుల్లాపూర్ తహశీల్దార్, జీహెచ్ఎంసి డీసి మల్లారెడ్డి, టౌన్‌ప్లానింగ్..
- గాజులరామారం పరికి చెరువులో "మన్‌భూమ్" మాయాజాలం..
- గతంలో ఇనాం భూములు కొనుగోలు చేసి చెరువు ఎఫ్‌టిఎల్‌లో మట్టినింపిన నందకిషోర్..
- 2011లో అక్రమ నిర్మాణాలు కూల్చివేసి నందకిషోర్‌పై కేసు నమోదు..

గాజులరామారం సర్కిల్-26 పరిధిలోని..! పరికి చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌తో పాటు..! ఇనాం భూములను కూడా కొనుగోలు చేసి..! అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారని గతంలోనే కేసులు నమోదు చేసినప్పటికీ..! రాజకీయ పలుకుబడితో యధేచ్చగా నిర్మాణాలు కొనసాగటం గమనార్హం.. మరోవైపు "నేషన్ గ్రీన్ ట్రిబ్యునల్" ఆదేశాలను కూడా బేఖాతర్ చేస్తూ..! రాత్రి సమయంలో నిర్మాణ పనులు చేపట్టడుతూ..! స్థానిక అధికారులను మేనేజ్ చేస్తున్నట్లు ఆరోపణలు కూడా వస్తున్నాయి..

- మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 3:

-2లో



గాజులరామారం పరికి చెరువులో మన్‌భూమ్ నిర్మాణాలు..

# దుండిగల్ మున్సిపాలిటీలో..!కూల్చివేతల పర్వం..!

మల్లంపేట్‌లో "థర్డ్‌దే" డిమాలిషన్స్..! బహుదూర్‌పల్లిలో కౌన్సిలర్ షెడ్డు కూల్చివేత..

"పెన్ పవర్" ఎఫెక్ట్..!వరుస కథనాలతో స్పందించిన దుండిగల్ కమిషనర్, టిపిఎస్..

కమిషనర్ సత్యనారాయణ ఆదేశాలతో..! టిపిఎస్ సంజునా ఆధ్వర్యంలో డిమాలిషన్స్..



బహుదూర్‌పల్లిలో కౌన్సిలర్ అక్రమ షెడ్డు కూల్చివేస్తున్న మున్సిపల్ అధికారులు..

- దుండిగల్ మున్సిపల్ చరిత్రలో మొట్టమొదటి సారి గ్యాస్ కట్టర్‌లతో స్లాబ్‌లు కట్ చేస్తూ చర్యలు..
- మల్లంపేట్ మాదాసు రామచంద్ర కాలనీలో అక్రమ నిర్మాణాలపై మూడు రోజులుగా చర్యలు..
- ఇకపై మున్సిపల్ వ్యాప్తంగా నిరంతర చర్యలు ఉంటాయన్న కమిషనర్ కె.సత్యనారాయణ..
- త్వరలో గాగిల్లాపూర్ బాలరాజు రెడ్డి అక్రమ నిర్మాణంపై చర్యలు ఉంటాయన్న అధికారులు..

-3లో

# డాల్ఫిన్ కన్‌స్ట్రక్షన్‌లో ప్రమాదం..!

# కార్మికుడు మృతి మరొకరికి గాయాలు..

క్రేన్ ద్వారా బిల్డింగ్ మెటీరియల్ లిఫ్ట్ చేస్తుండగా క్రేన్ వైర్ తెగిపడి ప్రమాదం..!

- నిర్మాణసంస్థ నిర్లక్ష్యం..! హెచ్ఎండిఏ కన్‌స్ట్రక్షన్‌లో నిబంధనలకు తిలోదకాలు..
- భవననిర్మాణ కార్మికులకు ఇన్సూరెన్స్ కూడా లేకపోవడం బాధాకరం..
- హెచ్ఎండిఏ అధికారుల పర్యవేక్షణ లోపంతో..! కార్మికులు మృతి చెందుతున్న వైనం..
- కార్మికులకు కన్‌స్ట్రక్షన్ కంపెనీ, కాంట్రాక్టర్ పరిహారం చెల్లించాలని బీజేపీ డిమాండ్..

-4లో



బాచుపల్లి డాల్ఫిన్ కన్‌స్ట్రక్షన్‌లో ప్రమాద స్థలం..

# మన్‌భూమ్ కన్‌స్ట్రక్షన్‌లో..! విజిలెన్స్ కమిషనర్ రంగనాథన్ ఐఏఎస్..



వర్షాకాలంలో ఇలా మునిగిపోయిన మన్‌భూమ్ నిర్మాణం. ఫైల్ ఫొటో



- మొదటి పేజి తరువాయి

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం మహదేవ్ పురంలోని "మన్‌భూమ్" నిర్మాణ పనులు నిలిపివేయాలని, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, హైకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ..! నిర్మాణ పనులను మాత్రం ఆపలేదు. మరోవైపు ఇటీవల జిహెచ్ఎంసి, ఇరిగేషన్ స్థానిక మునిసిపల్ అధికారులు, మన్ భూమ్ నిర్మాణాలను పరిశీలించి పార్కు స్థలంలో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను నిలిపివేయాలని సూచించారు. అయినప్పటికీ బరితెగించిన మన్ భూమ్ నిర్మాణ పనులు తక్షణమే ఆపాలని బుధవారం సాయంత్రం ఆలస్యంగా "విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిషనర్ రంగనాథ్ ఐఏఎస్, స్థానిక జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఎమ్మార్వోలతో కలిసి జాయింట్ సర్వే నిర్వహించారు.. ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లోని సర్వే నెంబర్ 298, 299, 300, 301 లలో నిర్వహిస్తున్న నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలని. మన్ భూమ్ నిర్మాణ సంస్థ ఎండి రామకృష్ణ రావు, సంస్థ లీగల్ అధికారి పవన్ లను ఆదేశించారు. పనులు ఆపాలని ఇప్పటికే గ్రీన్ ట్రిబ్యునల్, హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ పగలు పనిచేయకుండా రాత్రి వేళలో పనులు చేయడంపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఇప్పటికైనా విజిలెన్స్ కమిషనర్, జాయింట్ కమిటీ ద్వారా పరిశీలించి పనులను ఆపాలని ఆదేశించిన నిర్ణయాలను మన్ భూమ్ సంస్థ పట్టించుకుంటుందో లేదో చూడాలి..





# మంత్రి పొంగులేటిపై బీఆర్ఎస్ సెటైరికల్ ట్వీట్

**మనది అయితే వ్యవసాయక్షేత్రం.. కేసీఆర్ గారిది అయితే ఫాంహౌస్ అంటూ ట్వీట్**


**నారాయణపురంలోని పంటపొలాల్లో కలియదిరిగిన మంత్రి**

**ఫొటోలను ట్విట్టర్ లో పంచుకుంటూ వ్యవసాయక్షేత్రంలో అంటూ పోస్ట్**

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై బీఆర్ఎస్ వ్యంగ్యంగా ట్వీట్ చేసింది. 'మనది అయితే వ్యవసాయక్షేత్రం అనాలి.. కేసీఆర్ గారిది అయితే ఫాం హౌస్ అనాలి' అంటూ కామెంట్ చేసింది. మంత్రి చేసిన ట్వీట్ ను రీట్వీట్ చేస్తూ ఈ క్యాప్షన్ జోడించింది. బీఆర్ఎస్ అధికారిక ట్విట్టర్ హ్యాండిల్ ఈ పోస్ట్ ను నెటిజన్లతో పంచుకుంది. మంత్రి పొంగులేటి బుధవారం ఉదయం తన వ్యవసాయక్షేత్రంలో పర్యటించారు. నిత్యం అధికారిక కార్యక్రమాలు, బాధ్యతలతో గడిపే మంత్రి కాసేపు పొలాల్లో కలియదిరిగారు. కల్లూరు మండలంలోని నారాయణపురంలో పచ్చని పంట పొలాల మధ్య తెల్ల చొక్కా, తెల్ల లుంగీలో ఉన్న ఫొటోలను మంత్రి ట్వీట్ చేశారు. స్థానిక రైతులతో ముచ్చటించి, వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఫొటోలను ట్విట్టర్ లో పెట్టగా.. బీఆర్ఎస్ పార్టీ వ్యంగ్యంగా రియాక్ట్ అయింది. మంత్రి పొంగులేటిపై సెటైరికల్ పోస్టుతో విమర్శలు గుప్పించింది.



# దుండిగల్ మున్సిపాలిటీలో..!కూల్చివేతల పర్వం..!


By Regd. Post with Acknowledgement Due
HYDERABAD METROPOLITAN DEVELOPMENT AUTHORITY
Swarnajayanthi Complex, Ameerpet,
Hyderabad -500038.

Lr.No.News Arcticle/Dundigal//PLG/MEDHMDA/2024 Date:06.02.2024

To,
The Additional Collector (ULBs),
Integrated District Office Complex,
Antaipally Village,
Shamirpet Mandal,
Medchal- Malkajgiri Dist
Telangana-500078.

Sir,

Sub: HMDA – Planning – Medchal – News Article published in Pen Power with a title" Prajaprathinidulaku.. Yenni Prayojanalu- Unauthorized constructions of sheds in Govt. land in Sy.No.77,78 &131 etc of Dundigal Municipality Limits– Request to instruct the concerned to take necessary action and report compliance - Reg.

Ref: 1. Lr.No.1803/Policy /PLG/HMDA/2020, dt.19.03.2020
2. News Article published in Pen Power dt: 25.01.2024.

******

Vide reference to the subject and reference 2nd cited, News item published in Pen Power with a title "Prajaprathinidulaku.. Yenni Prayojanalu" regarding Unauthorized construction of sheds in Govt. land in Sy.No.77,78 &131 etc of Dundigal Municipality Limits, Medchal-Malkajgiri Dist.

In this regard, you are requested to give necessary instructions to the concerned to verify the news article and take necessary action on the unauthorized construction of sheds if any taken up in Government land in Sy.No.77,78 &131 etc of Dundigal and also instruct them to report compliance within 7 days from the date of receipt of this letter to this office so as to take further necessary action.

Encl: News Article published in Pen Power dt: 25.01.2024

Yours faithfully

For Metropolitan Commissioner

Copy to:
1. The Commissioner, Dundigal Municipality, Medchal- Malkajgiri Dist. Pincode-500043.
2. The Tahsildar, Dundigal- Gandimaisamma, Medchal- Malkajgiri Dist. Pincode-500043.

//t.c.f.b.o//

DAO-II (BR), HMDA

కూల్చివేతలకు లోకల్‌బాడికి హెచ్ఎండిఏ లేఖ..

**ఏదిఏమైనప్పటికీ వరుస వార్తా కథనాలు వచ్చినప్పటికీ..! అధికారులను మభ్యపెట్టి సిఫార్సులతో చర్యలు తీసుకోకుండా అడ్డుకునేవారని..! అలాంటిది ఒక్కసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో మున్సిపాలిటీలో సమీకరణాలు మారాయి.. కౌన్సిలర్‌కు చెందిన ఓ భవన నిర్మాణంపై ఆక్రమణలు తొలగించాలని కోర్టు ఆదేశించినా..! టిపిఓ సాయిబాబా అప్పట్లో చర్యలు తీసుకోలేదు..! తాజాగా అదే కౌన్సిలర్ టెక్ మహీంద్రా సమీపంలో సర్వే నెంబర్ 77, 78లో కౌన్సిలర్ అక్రమ షెడ్లు నిర్మిస్తుంటే మళ్ళీ చర్యలు శూన్యం.. స్థానికులు ఫిర్యాదు,పేపర్‌లో వార్తా కథనాలు వచ్చినా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోలేని స్థితి..! అదంతా ఒకప్పటి మాట.. ఇకపై అక్రమ కట్టడాలపై చర్యలు నిరంతర ప్రక్రియ అన్నట్లు సమాచారం..**




మల్లంపేట్‌లో ప్రణీత్ కంపెనీకి చెందిన ఐదంస్తుల నిర్మాణం కూల్చివేత..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 3:** దుండిగల్ మున్సిపల్ మల్లంపేట్‌లో మూడు రోజులుగా కూల్చివేతల పర్వం కొనసాగుతుంది.. "పెన్ పవర్" దినపత్రికలో "మల్లంపేట్‌లో..! ఒప్పంద అక్రమ నిర్మాణాలు"..! అన్న వార్తా కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు.. మున్సిపల్ కమిషనర్ కె.సత్యనారాయణ ఆదేశాలతో, టౌన్‌ప్లానింగ్ టిపిఎస్ సంజనా ఆధ్వర్యంలో సోమవారం మాదాసు రామచంద్ర కాలనీలో రెండు అక్రమ కట్టడాలు తాతారావు అనే వ్యక్తికి చెందిన అక్రమ నిర్మాణం..! మార్వాడికి చెందిన ఒక అక్రమ నిర్మాణంపై కూల్చివేతలు చేపట్టారు.. మంగళ, బుధవారం మాదాసు కాలనీలోని ప్రణీత్ కంపెనీకి చెందిన..! ఐదంస్తుల అక్రమ కట్టడాన్ని గ్యాస్ కట్టర్‌లతో కట్ చేయడం మున్సిపల్ ఆరేళ్ళ చరిత్రలో మొట్టమొదటి కూల్చివేతలుగా పలువురు హర్షం వ్యక్తం చేశారు.. మున్సిపల్ అధికారులను అభినందించారు.. మల్లంపేట్‌లోని మరో అక్రమ కట్టడాన్ని కూడా కూల్చివేసినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు..

## బహుదూర్‌పల్లిలో కౌన్సిలర్ అక్రమ షెడ్డు కూల్చివేత..

దుండిగల్ మున్సిపాలిటీలో గత పాలకులు చెప్పిందే అధికారులు వినాల్సిందే అన్నట్టు వ్యవహరించిన బీఆర్ఎస్ కౌన్సిలర్‌కు అధికారులు చెంపపెట్టుగా బుధవారం కూల్చివేతలు నిర్వహించారు.. బీఆర్ఎస్ కౌన్సిలర్ అక్రమ షెడ్డుపై బుధవారం కూల్చివేతలు చేపట్టారు..! పెన్ పవర్ దినపత్రికలో 2024 జనవరి 25న "ప్రజాప్రతినిధులకు ఎన్ని ప్రయోజనాలో"..! అన్న వార్తను ప్రచురించగా.. అధికారులు స్పందించారు.. పెన్ పవర్ దినపత్రికలో వచ్చిన వార్తా కథనాలతో..! హెచ్ఎండిఏ నుండి లోకల్‌బాడి అదనపు కలెక్టర్‌కు, దుండిగల్ రెవెన్యూ అధికారులకు, ఒకేసారి 2024 ఫిబ్రవరి 6న నివేదికను కోరుతూ మెమో పంపించారు.. దీంతో పూర్తి నివేదికను అందజేసిన రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కొద్దిరోజుల క్రితం బీఆర్ఎస్ కౌన్సిలర్ నిర్మాణాన్ని జూన్ 28న రెవెన్యూ అధికారులు కూల్చివేయగా..! మరో కౌన్సిలర్ అక్రమ షెడ్డును బుధవారం మున్సిపల్ అధికారులు కూల్చివేశారు..

---

# వర్షపునీటిలో రోల్స్ రాయిస్ కారు బ్రేక్ డౌన్..

**ఢిల్లీలోని ఓ రోడ్డుపై చిన్నపాటి వర్షపు నీటిని దాటలేక ఆగిపోయిన రోల్స్ రాయిస్ ఘోస్ట్ మోడల్ కారు**

**ఇతర కార్లు మాత్రం ఆగకుండా దూసుకెళ్లిన వైనం**

**వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వ్యక్తి.. స్పందించిన నెటిజన్లు.. రకరకాల కామెంట్లతో సెటైర్లు**



హైదరాబాద్ పెన్ పవర్:రోల్స్ రాయిస్.. ప్రపంచంలోకెల్లా అత్యంత ఖరీదైన, విలాసవంతమైన కార్లలో ఒకటి. అందులోనూ రోల్స్ రాయిస్ ఘోస్ట్ మోడల్ కారు ధర ఏకంగా రూ. 6.95 కోట్ల నుంచి మొదలవుతుంది. ఇక హై ఎండ్ మోడల్ రేటు అయితే రూ. 7.95 కోట్ల పైమాటే. కానీ ఢిల్లీలో అంత డబ్బు పెట్టి ఆ కారు కొన్న ఓ యజమానికి తీవ్ర నిరాశే ఎదురైంది. ఎందుకంటే ఢిల్లీని తాజాగా ముంచెత్తిన భారీ వర్షానికి రోడ్డుపై నిలిచిన నీటిని దాటలేక ఇదిగో ఇలా ఆగిపోయింది. దీన్ని చూసి కొందరు వాహనదారులు అవాక్కవగా ఓ వాహనదారుడు తన మారుతీ సుజుకీ కారులోంచి వీడియో తీసి తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో పోస్ట్ చేశాడు. దాని కింద ఓ క్యాప్షన్ కూడా పెట్టాడు. 'ఎంత ఖరీదైన కారైనప్పటికీ అవసరమైనప్పుడు మనం నడపగలిగేలా ఉండాలి. ఢిల్లీలో వరదనీటితో నిండిన వీధుల్లో రోల్స్ రాయిస్ ఘోస్ట్ కారు ఇలా బ్రేక్ డౌన్ కావడం దురదృష్టకరం. కానీ దేశ రాజధానిలో మౌలిక వసతులు ఇలా ఉండటం మరింత విచారకరం' అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. అయితే ఈ వీడియో కాస్తా ఒక్కసారిగా వైరల్ గా మారింది. ఆ వీడియోలో ఇతర కార్లు సునాయాసంగా వర్షపు నీటిలోంచి దూసుకెళ్తుండగా రోల్స్ రాయిస్ ఘోస్ట్ కారు మాత్రం బ్లింక్ అవుతున్న హజార్డ్ లైట్లతో అక్కడే నిలిచిపోయి కనిపించింది. కొందరు ద్విచక్ర వాహనదారులు ఆగిపోయిన తమ బైక్ లను తోసుకుంటూ రావడం కూడా కనిపించింది. ఈ వీడియో చూసిన నెటిజన్లు రకరకాల కామెంట్లు పెడుతున్నారు. దీనికన్నా ఆల్టో కారు నయం అంటూ చాలా మంది అభిప్రాయపడ్డారు. ఇలాంటి కారును వర్షాకాలంలో నడిపితే జరిగేది ఇదేనంటూ ఓ యూజర్ కామెంట్ చేశాడు. 'తక్కువ రేట్ల కార్లన్నీ ఇబ్బంది లేకుండా నీటిలోంచి వెళ్తుంటే దీనికేమైంది? అసలు లగ్జరీ కార్లకు వరదనీటిలో వెళ్లే సామర్థ్యం ఎంత ఉంటుంది?' అంటూ మరొకరు స్పందించారు. 'లగ్జరీ కార్లతో సమస్య ఏమిటంటే వరదనీటిలోకి రాగానే వాటికి ఆటోమెటిక్ గా బ్రేకులు పడిపోతాయి. ఇక కారు మెకానిక్ వచ్చే దాకా బ్రేకులు అలా పట్టేసి ఉంటాయి' అని మరో నెటిజన్ కామెంట్ చేశాడు. 'ఇతరులు వారి కార్లలో దూసుకెళ్తుంటే ఈ కారు నీటిలో ఆగిపోవడం సిగ్గుచేటు. అలాంటప్పుడు ఖరీదైన కారు కొనడంలో అర్థం ఏముంది?' అని ఇంకొకరు అభిప్రాయపడ్డారు. ఢిల్లీలో తాజాగా కురిసిన భారీ వర్షాలకు నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్లపై ఎక్కడ చూసినా వర్షపు నీరు నిలిచిపోవడం, చెట్లు కూలడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ స్తంభించింది. ట్రాఫిక్ ను క్లియర్ చేసేందుకు పోలీసులు నానా అవస్థలు పడ్డారు.

నిర్మాణ సంస్థల నిర్లక్ష్యం..! హెచ్ఎండిఏ నిబంధనలకు తిలోదకాలు..! అధికారుల పర్యవేక్షణలేక బిల్డర్‌ల ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ..! భద్రతా చర్యలు చేపట్టకపోవడంతో ప్రమాదాలు సంభవించి భవన నిర్మాణ కార్మికులు మృతి చెందుతున్నారు.. హెచ్ఎండిఏ అనుమతుల కన్‌స్ట్రక్షన్‌లో కార్మికుల ఆవాసాలు కూడా ప్రమాదకరంగా ఉంటున్నాయని గతంలోనే గండిమైసమ్మలోని "అపర్ణలో పేకమేడల్లా.. జీ౦2 అక్రమ షెడ్లు" అన్న శీర్షికతో వార్తా కథనాలతో హెచ్ఎండిఏ దృష్టికి తీసుకెళ్ళినా,నేటికి చర్యలు శూన్యం అందినకాడికి "ముడుపులు పుచ్చుకుని" సంబంధిత అధికారులు మన్ను తిన్న పాములా పడి ఉంటున్నారు.. అపర్ణలో చర్యలకు నోటీసులు జారీచేసి మరీ, నేటికి చర్యలు తీసుకోక పోవడం హెచ్ఎండిఏ, మున్సిపల్ అధికారుల అవినీతికి నిదర్శనం.. ప్రస్తుతం బాచుపల్లి డాల్ఫిన్ కన్‌స్ట్రక్షన్‌లో కూడా ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోక పోవడం వల్లనే కార్మికుడు మృతిచెందాడు.. హెచ్ఎండిఏ, మున్సిపల్ అధికారుల ధనదాహానికి కార్మికులు మృత్యువాత పడుతున్నారు.. మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 3:



ఈ క్రేన్ పైనుండి కార్మికునిపై పడి మృతి చెందిన ఘటనా స్థలం..

# డాల్ఫిన్ కన్‌స్ట్రక్షన్‌లో ప్రమాదం..!

# కార్మికుడు మృతి మరొకరికి గాయాలు


## క్రేన్ ద్వారా బిల్డింగ్ మెటీరియల్ లిఫ్ట్ చేస్తుండగా క్రేన్ వైర్ తెగిపడి ప్రమాదం..!

- నిర్మాణసంస్థ నిర్లక్ష్యం..! హెచ్ఎండిఏ కన్‌స్ట్రక్షన్‌లో నిబంధనలకు తిలోదకాలు..
- భవననిర్మాణ కార్మికులకు ఇన్సూరెన్స్ కూడా లేకపోవడం బాధాకరం..
- హెచ్ఎండిఏ అధికారుల పర్యవేక్షణ లోపంతో..! కార్మికులు మృతి చెందుతున్న వైనం..
- కార్మికులకు కన్‌స్ట్రక్షన్ కంపెనీ, కాంట్రాక్టర్ పరిహారం చెల్లించాలని బీజేపీ డిమాండ్..



బాచుపల్లి డాల్ఫిన్ కన్‌స్ట్రక్షన్‌లో ప్రమాద స్థలం..

హెచ్ఎండిఏ అనుమతుల నిర్మాణంలో యాజమాన్యం నిర్లక్ష్యానికి భవన నిర్మాణ కార్మికులు ఒకరు మృతిచెందగా, మరో కార్మికుడు గాయాల పాలైన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.. వివరాల్లోకి వెళ్ళితే..మెదక్ జిల్లాకు చెందిన రాముడు బాచుపల్లి కౌసల్య కాలనీలోని డాల్ఫిన్ కన్‌స్ట్రక్షన్‌లో భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడు.. రాముడు కింద నుండి ఐదంస్తుల పైకి మెటీరియల్ లిఫ్ట్ చేసే క్రమంలో..! క్రేన్ వైర్‌లు తెగి పడిపోవడంతో కార్మికుడు రాము అక్కడికక్కడే మృతి చెందాడు.. మరో తోటి కార్మికుడికి తీవ్ర గాయాలు అవ్వడంతో సమీపంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.. బాచుపల్లి పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.. ప్రమాద ఘటనా స్థలాన్ని పరిశీలిస్తే నిర్మాణ సంస్థ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నట్టు స్పష్టంగా కనిపిస్తుంది.. సాధారణంగా భవన నిర్మాణ కార్మికులు పనిచేసే సమయంలో భద్రతా చర్యల్లో భాగంగా, తలకు సేఫ్టీ హెల్మెట్, తప్పనిసరి..! అయినప్పటికీ కన్‌స్ట్రక్షన్ కంపెనీ యాజమాన్యం కక్కుర్తితో, హెచ్ఎండిఏ నిభంధనలు ఉల్లంఘించి కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.. కేవలం నిర్మాణ సంస్థ యాజమాన్యం అలసత్వంతోనే ఒక కార్మికుడు ప్రాణాలు కోల్పోయాడు.. హెచ్ఎండిఏ నిర్మాణాల్లో భవన పటిష్ఠతకు ఇంజనీర్‌లు ఉన్నారు.. కానీ క్రేన్ పని విధానాన్ని, చెక్ చేయడానికి టెక్నీషియన్ లేకపోవడం వల్లనే, కార్మికులకు క్రేన్ అప్పగించి ప్రమాదానికి కారణమై ఉండవచ్చని పలువురు భావిస్తున్నారు..



Regd. Post With Ack. Due.

hmda HYDERABAD METROPOLITAN DEVELOPMENT AUTHORITY
Swarnajayanthi Commercial Complex, Ameerpet,
Hyderabad -500082.

Lr.No.1456/MED/PLG/HMDA/2023 (P) Date:02.09.2023

To,
The Municipal Commissioner,
Dundigal Municipality
Medchal - Malkajgiri District.
Pincode-500047.

Sir,

Sub: HMDA – Medchal - Planning –News item published in the "Pen Paper news paper" with a title "Aparna Constructions lo Pekamedallla Akrama Shedlu", wherein stated that illegal shed constructions have taken up by M/s Aparna Construction ventures in Dundigal Municipality, Medchal- Malkajgiri Dist – Concerned authorities have not taken any action against illegal constructions, sheds, buildings etc.,- Instructions to take necessary action and report compliance- - Reg.

Ref: 1. Lr.No. 1803/Policy/PLG/HMDA/2020, dt.19.03.2020.
2. News item published in the pen power dt: 14.08.2023.

******

With reference to the subject cited above, a News item published in the "Pen Paper news paper" with a title "Aparna Constructions lo Pekamedallla Akrama Shedlu", wherein stated that illegal shed constructions have taken up by M/s Aparna Construction ventures in Dundigal Municipality, Medchal- Malkajgiri Dist and the Concerned authorities have not taken any action against illegal constructions, sheds, buildings etc., even after giving several complaints.

In this regard, you are directed to examine the news item ( enclosed) and take necessary action as per powers delegated to you vide reference 2nd cited under section 23 of HMDA act 2008 & as per the provisions of the Municipal Act and report compliance to this office within 15 days from the date of receipt of this letter.

Encl: News item published in the pen power dt: 14.08.2023.

Yours faithfully
Sd/-
For Metropolitan Commissioner

//t.c.f.b.o//

DAO-II (BR), HMDA

గండిమైసమ్మ అపర్ణలో అక్రమ షెడ్లపై చర్యలకు మున్సిపల్ కమిషనర్‌కు హెచ్ఎండిఏ నోటీసు..

ఏదిఏమైనప్పటికీ హెచ్ఎండిఏ అనుమతులు జారీచేసిన అధికారులు చేతులు దులుపుకుని..! నిర్మాణాలపై మార్టిగేజి ఉందన్న ధీమాతో, అటు హెచ్ఎండిఏ, ఇటు మున్సిపల్ అధికారులు పర్యవేక్షణ విస్మరిస్తున్నారు.. ఉదాహరణకు గండిమైసమ్మలోని అపర్ణ కన్‌స్ట్రక్షన్‌లో "జీ౦2" అంతస్తులు పేకమేడల్లా అక్రమ షెడ్ల నిర్మాణాలు.. "పెన్ పవర్" దినపత్రికలో వచ్చిన వార్తా కథనంతో, అపర్ణలోని అక్రమ షెడ్లపై చర్యలు చేపట్టాలని హెచ్ఎండిఏ అధికారులు "2023 సెప్టెంబర్ 2న నోటీసు జారీచేసినా, దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ నేటికీ చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.. హెచ్ఎండిఏ అనుమతుల నిర్మాణ సంస్థల్లో కార్మికులను ప్రమాదంలో పెట్టి, అధికారులు అందినకాడికి ముడుపులు దండుకుంటున్నారని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.. చివరికి నిర్మాణం ఏదైనా లంచాలు కామన్ అయ్యాయని పలువురు దుమ్మెత్తి పోస్తున్నారు..





ప్రమాదంలో మృతిచెందిన రాములు మృతదేహం..

## హెచ్ఎండిఏ కన్‌స్ట్రక్షన్‌లో కార్మికులకు రక్షణ కరువు: ఆకుల సతీష్ బీజేపీ..

బాచుపల్లి డాల్ఫిన్ ప్రమాద ఘటనపై నిజాంపేట్ కార్పోరేషన్ బీజేపీ అధ్యక్షుడు ఆకుల సతీష్ తీవ్రంగా స్పందించారు.. కార్పొరేషన్ పరిధిలో హెచ్ఎండిఏ అనుమతుల కన్‌స్ట్రక్షన్‌లో కార్మికుల ప్రాణాలకు రక్షణ కరువైందని, కార్మికుల రక్షణ కోసం పలు చట్టాలు అమలు చేసినప్పటికీ ఆచరణలో పెట్టడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సతీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.. కనీస భద్రతా చర్యలు చేపట్టడంలో కన్‌స్ట్రక్షన్ కంపెనీ విఫలం అయినందునే కార్మికుడు రాము మృతిచెందాడాని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. కార్మిక శాఖ అధికారులు..! హెచ్ఎండిఏ, మున్సిపల్ అధికారుల పర్యవేక్షణా లోపంతోనే కార్మికులు మృత్యువాత పడుతున్నారని ఆరోపించారు.. మృతిచెందిన కార్మికుడు రాములుకి కన్‌స్ట్రక్షన్ కంపెనీ మరియు సురేష్ అనే కాంట్రాక్టర్ ఎలాంటి ఇన్సూరెన్స్ చేయించకపోవడం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగాకారణంగా..! ప్రభుత్వపరంగా అతనికి రావలసిన ఆర్థిక సాయం మొత్తం సంబంధిత బిల్డర్ మరియు కాంట్రాక్టర్ మాత్రమే చెల్లించాలని బీజేపీ నిజాంపేట్ అధ్యక్షుడు సతీష్ డిమాండు చేశారు.. (బిఓసిడబ్ల్యు-1996), అదేవిధంగా గాయపడిన మరో కార్మికుడికి కూడా పూర్తిస్థాయిలో వైద్యం ఖర్చులను బిల్డర్ మరియు కాంట్రాక్టర్ భరించాలని అన్నారు.. అదేవిధంగా డాల్ఫిన్ కన్‌స్ట్రక్షన్‌లో పనిచేస్తున్న మిగతా కార్మికులకు తక్షణమే ఇన్సూరెన్స్ పరిశీలించాలని, పోలీస్ కేసు నమోదు చేసి బిల్డర్ మరియు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. డాల్ఫిన్ కన్‌స్ట్రక్షన్‌పై హెచ్ఎండిఏకి మరియు కార్మిక శాఖకి ఫిర్యాదు చేస్తామని బిజెపి నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్ తెలిపారు..

## వీధి దీపాలు ఏర్పాటు చెయ్యాలి



**హైదరాబాద్ పెన్ పవర్:**ములుగు జిల్లా వాజేడు మండలం పేరురు గ్రామ పంచాయతీ స్పెషల్ అధికారికి వీధి కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలని పేరూరు గ్రామస్తులు దరఖాస్తు చేశారు.గ్రామ పంచాయతీ కి సుమారు 100 మీటర్ల దూరంలో ఉన్న కాలనిలో గత15 సంవత్సరాల నివాసం ఉంటున్నాం కానీ కరెంటు స్తంభాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని దరఖాస్తులో స్వీకరించారు.ఇంట్లో కరెంట్ కూడా లేకుండా వీధిలైట్ లేక వర్షాకాలం పాములతో పోరాటం చేస్తు ప్రమాదాలకు గుర్రై అవకాశాలు ఉన్నాయి. అంతే కాకుండా కరెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము కావున మాకు వీధి స్తంభాలు ఏర్పాటు చేయాలని దరఖాస్తులో చేశామని వారు తెలిపారు. దానికి తక్షణమే అధికారులు స్వీకరించి తప్పకుండా కరెంట్ అధికారులకు తెలిపి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు

## క్రిష్ణవేణి స్కూల్ విద్యార్థి కి నేషనల్ మొదటి ర్యాంక్



**హైదరాబాద్ పెన్ పవర్:**భువనగిరి పట్టణం లోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ కి చెందిన 8 వ తరగతి విద్యార్థిని జిట్ట ప్రీతిక రెడ్డి సెమ్స్ ఒలంపియాడ్ జాతీయ స్థాయి పోటీ పరీక్ష లో నేషనల్ మొదటి ర్యాంక్ సాధించింది. 6 వ తరగతికి చెందిన సల్వా ఫాతీమా స్టేట్ మొదటి ర్యాంక్, మేధ శ్రీ, మను శ్రీ మరియూ సౌమ్య లు స్టేట్ ఐదవ ఎనిమిదవ ఏడవ ర్యాంక్ లు సాదించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో జరిగిన అభినందన సభలో ఈ విద్యార్థులకు జి ప్రభాకర్, తెలంగాణ సైన్స్ ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ గారి చేతులమీదిగా అవార్డు ప్రధానం చేసి వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమం లో పాల్గొన్న ప్రిన్సిపాల్ రఘు అఖిల ప్రతీ సంవత్సరం నేషనల్ అండ్ స్టేట్ ర్యాంకులు సాధించడం పాఠశాల విద్యా ప్రమాణాలకు ఉదాహరణ అని పేర్కొన్నారు. భువనగిరి కీర్తి ప్రతిష్ఠలు దేశమంతా చాటిన విద్యార్థులను అభినదించారు.

# ప్రభుత్వ పాఠశాలలో న్యాన్యమైన విద్య అందించాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలి

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్

ప్రభుత్వ పాఠశాలలు సమస్యలకు నిలయంగా మారాయని సరైన వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఆధునికరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ అన్నారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ పిలుపు కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం పరిధి మానాయికుంటలో ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు అనంతరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవడ.ం జరిగింది.

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ



రాష్ట్ర ప్రభుత్వం విద్య బలోపేతానికి కృషి చేయాలని ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలను అరికట్టాలని పేద మధ్యతరగతి విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలల కంటే మరింతగా ఆధునికరించాలని అదే విధంగా విద్యకు బడ్జెట్లో 10 శాతం నిధులు కేటాయించాలని ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని మధ్యాహ్నం భోజన పథకానికి మరిన్ని నిధులు కేటాయించాలని, విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని అదేవిధంగా ఖాళీగా ఉన్నటువంటి ఎంఈఓ పోస్టులను కూడా భర్తీ చేయాలని మరియు రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న అటెండర్ మరియు స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో శివరాజ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మంలో జరిగే దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సభకు తరలి రండి



బద్దుతండ లో పోస్టర్ ఆవిష్కరణ

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమర వీరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా ఖమ్మంలో ఈ నెల 4న జరుపు సభను జయప్రదం చేయాలంటూ ఈరోజు టేకులపల్లి మండలం బద్దుతండ లో పోస్టర్స్ ను ఆవిష్కరణ చేశారు.

ఈ సందర్భంగా న్యూడేమెక్రసి మండల కార్యదర్శి భూక్య హర్ష్య పాల్గొని మాట్లాడుతూ నైజాం కాలంలో దేశముఖ్,భూస్వాములు, పటేల్, పట్వారిలు, జాగిర్దారుల నిరంకుషత్వ విధానాలను, నెట్టి చాకిరి ను వ్యతిరేకిస్తూ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాయుధ పోరాటాన్ని కొనసాగించరన్నారు. అనేకమంది ఈ పోరాటంలో అమరత్వం చెందారని, దీనిలో తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య నని కొనియాడారు.విస్నూరు రామచంద్రారెడ్డి తల్లి జానకమ్మ కడవెండి గ్రామంలో పేద ప్రజలతో వెట్టి చాకిరి చేయించుకుంటూ, అధిక వడ్డీలను వసూలు చేస్తూ,ప్రజలపై క్రూరంగా వ్యవహరించడాన్ని వ్యతిరేకిస్తూ, ఆ గ్రామ ప్రజలు ఆంధ్ర మహాసభ నాయకత్వంలో పోరాడారని, ఆ పోరాటంలో కామ్రేడ్ దొడ్డి కొమరయ్య ముందు భాగంలో ఉన్నాడని అన్నారు. ఆయన అమరత్వమే సాయుధ పోరాటానికి కీలకమైందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతంగా పోరాటమే నేటికీ స్పూర్తిదాయకంగా కొనసాగుతుందని ఆ మార్గంలోని అర్థవలస, అర్థ భూస్వామ్య విధానం కు వ్యతిరేకంగా నూతన ప్రజాస్వామిక విప్లవం ను కొనసాగిస్తున్నామని అన్నారు. ఖమ్మంలో జూలై 4న జరిగే దొడ్డి.కొమురయ్య 78వ వర్ధంతి సభకు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు మేధావులు సానుభూతి పర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుక్షులి సంఘం మండల కార్యదర్శి భూక్య. నర్సింగ్, కిర్య, అమర్ సింగ్, జబ్బార్ లాల్,మీట్య, సురేష్, సీతా, హరిసింగ్, పడిత్య, భీక్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## రెడ్ల రేపాక ఎంపీటీసీ మల్లేశం ను శాలువాతో సన్మానించి వీడ్కోలు శుభాకాంక్షలు తెలిపిన. ఎమ్మెల్యే. కుంభం

**హైదరాబాద్ పెన్ పవర్:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో . జెడ్పిటిసి.ఎంపీపీ మరియు ఎంపీటీసీ లా పదవీకాలం ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వారికి సన్మాన పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై అందరినీ చాలువతో సన్మానంచేసి మెమొంటు అందజేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపినారు.

## క్లిన్ ఇండియా, హెల్త్ ఇండియా కార్యక్రమం



**హైదరాబాద్ పెన్ పవర్:**డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ

జులై 06, 1901 జన్మించి మే,23, 1953 మరణించారు. జాతీయ పార్టీ పిలుపు మేరకు మే 23 నుండి జూలై 06 వరకు

సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జాతీయ పార్టీ ఈ రోజు క్లిన్ ఇండియా, హెల్త్ ఇండియా కార్యక్రమానికి పిలుపునిచ్చింది.ఈ సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు దుంపల సంపత్ అధ్యక్షతన గుడివాడ రామలింగేశ్వర ఆలయ బావిలో ప్లాస్టిక్ వ్యర్థలను తొలగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, కడుదుల నిరంజన్, పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్,ఈరవెన్ను ఎంపీటీసీ యాదగిరి, శాంతపురం మాజీ సర్పంచ్, వేల్పుల దేవరాజ్ , ధరవత్ రవి, బాతోజు శ్రవణ్ పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి!

- పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి!!
- మూడవ దశ ఆందోళనకు పిలుపు - టిపిటియఫ్.



**హైదరాబాద్ పెన్ పవర్:**గిరిజన సంక్షేమ శాఖ విద్యారంగ, ఉపాధ్యాయుల, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత నెల 21 వ తేదీన పాఠశాలలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలపడం, గత నెల 24 వ తారీఖున ఐటీడీఏ ల ముందు ధర్నాలు నిర్వహించడం జరిగిందని, సమస్యలు పరిష్కరించ బడకపోవడం తో విధి లేని పరిస్థితులలో ఈనెల ఆరో తారీఖున హైదరాబాదులో గిరిజన సంక్షేమ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్) జిల్లా, రాష్ట్ర నాయకులు బుటారి రాజు, మునిగడప రామాచారి, బట్టా ప్రసాదరావు లు తెలిపారు. స్థానిక టీపీటీఎఫ్ కార్యాలయంలో జరిగిన అత్యవసర డివిజన్ సమావేశంలో వారు మాట్లాడుతూ... సవరింపబడిన సర్వీస్ రూల్స్ విడుదల చేయబడినా, బదిలీలు, పదోన్నతుల షెడ్యూలు ను విడుదల చేయకపోవడం అధికారుల నిర్లక్ష్య, ఉదాసీన వైఖరికి నిదర్శనమని వారన్నారు. సుమారు పన్నెండు సంవత్సరాలుగా పదోన్నతులు, ఆరు సంవత్సరాలుగా బదిలీలు, పన్నెండు సంవత్సరాలుగా ప్రత్యక్ష నియామకాలు లేవని, 2013 సంవత్సరములో కన్వర్ట్ చేయబడిన ఆశ్రమ పాఠశాలలకు నేటికీ పోస్టులు మంజూరు చేయ బడలేదని, పదిహేను సంవత్సరములుగా సి.ఆర్.టి లు శ్రమదోపిడికి గురి అవుతున్నారనీ, వీరిని రెగ్యుల రైజ్ చేసే అవకాశం ఉన్నప్పటికీ చేయబడక పోవడం ప్రభుత్వ శ్రమ దోపిడీకి నిదర్శనం అన్నారు. పాఠశాల విద్యాశాఖ తరువాత గిరిజన సంక్షేమ శాఖ రెండవ పెద్ద సెక్టర్ గా ఉన్నదనీ, సంక్షేమ రంగంగా పాలకులు చెప్పుకుంటున్న గిరిజన సంక్షేమ శాఖ పట్ల సవతి ప్రేమను ప్రదర్శించడం సరి కాదనీ వారన్నారు.

ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుల పక్షాన నిలబడి టిపిటిఎఫ్ నిరంతరం పోరాడుతూనే ఉన్నది వారన్నారు. కాబట్టి ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారం కొరకు కలిసి రావాలని వారు కోరారు.

గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బదిలీలు మరియు పదోన్నతుల షెడ్యూల్ ను విడుదల చేయాలనీ, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు, ఉన్నతీకరించ బడిన ఆశ్రమ పాఠశాలలకు కొత్త పోస్టులను మంజూరు చేయాలనీ, భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను పాఠశాల సహాయకులుగా ఉన్నతీ కరించాలనీ, ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల ( పి ఎస్ హెచ్ ఎం ) పోస్టులను మంజూరు చేయాలనీ, జీవో-317 అప్పీళ్లను పరిష్కరించాలనీ, గతంలో ప్రాతినిధ్యం చేసిన సమస్యలన్నింటిని పరిష్కరించాలనీ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.రవి, వి.ముత్తయ్య, కే.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు మౌలిక వసతులు కల్పించడానికి పనులు వెంటనే ప్రారంభించాలి.

**ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్.**



**హైదరాబాద్ పెన్ పవర్:**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న జిపిఎస్ పాఠశాలలను అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పిల్లలకు మౌలిక వసతులు కల్పించడానికి పనులు వెంటనే ప్రారంభించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

బుధవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో ఎంపీడీవోలు, ఐటిడిఏ డి ఈ లు, ఏఈలు ,ఏపీఎంలు, వివోలతో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా గిరిజన సంక్షేమ శాఖ ప్రైమరీ స్కూళ్లలో నెలకొన్న మైనర్ రిపేర్లు, మంచినీటి సౌకర్యం మరియు కరెంటు, ఇతర మౌలిక వసతులు కల్పించడానికి మండలాల వారీగా సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీడీవో, ఏఈలు డీఈలు, వివో లు సమన్వయంతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని వారి పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ ప్రైమరీ స్కూల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి ముఖ్యంగా ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న గిరిజన పిల్లలకు ఇబ్బందులు కలగకుండా ప్రతి పాఠశాలలో మంచినీరు సౌకర్యం, దానికి సంబంధించిన ప్లాట్ ఫామ్, పంపింగ్, మైనర్ రిపేర్లు ఫ్లోరింగ్, ప్లాస్టరింగ్ పనులు అలాగే టాయిలెట్స్ ,బాత్రూమ్స్ పిల్లలకు సరిపోయే విధంగా గుర్తించి పనులు ప్రారంభించి 15వ తేదీలోగా పూర్తయ్యేలా చూడాలని అన్నారు. సంబంధిత ఎంపీడీవోలు మీ పరిధిలోని పాఠశాలలను తప్పనిసరిగా పనులు ఏ విధంగా జరుగుతున్నవి తనిఖీ చేస్తూ ఉండాలని, వివోలు డీఈలు ఏపీఎంలు డి ఈ లు మీ పరిధిలోని పాఠశాలల సంఖ్యను బట్టి పనులు నాణ్యతగా జరిగేలా చూడాలని, వివోలు మాత్రం తప్పనిసరిగా పనులు సక్రమంగా చేయించాలని పిల్లల తల్లిదండ్రుల నుంచి కానీ, గ్రామంలోని ప్రజల నుండి గాని ఎటువంటి ఫిర్యాదు లు రాకుండా చూసుకోవాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 219 జిపిఎస్ పాఠశాలలు ఉన్నాయని, సంబంధిత ఎస్సిఆర్పీలు కూడా మీ పరిధిలోని పాఠశాలల్లో పనులు ఏ విధంగా జరుగుతున్నవి పరిశీలించాలని అన్నారు. ఈ పనులన్నీ సంబంధిత ఎంపీడీవో నేతృత్వంలో జరుగుతాయని, వివో లు మాత్రం గిరిజన పిల్లలను మీ పిల్లల భావించి పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పాఠశాలలు సర్వస్వందరంగా, అందంగా తీర్చిదిద్దేలా పనులు సక్రమంగా చేయించాలని, వివో లు మాత్రం ప్రత్యేక బాధ్యత తీసుకొని పనులు త్వరిత గతిన పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. పాఠశాలల పని అయిపోగానే సంబంధిత డి ఈ, ఏ ఈ లు ఎంబి రికార్డు పూర్తి చేయాలని, లేని పక్షంలో సంబంధిత డి ఈ, ఏ ఈ లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈనెల 15వ తారీఖు నాడు మరల ఈ పాఠశాలలపై సమీక్ష జరుగుతుందని, ఈ లోపల అన్ని పాఠశాలల్లో పూర్తిస్థాయిలో పనులు ప్రగతి సాధించాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఎసిఎంఓ రమణయ్య, ఏ టి డి వో లు డి ఈ లు, ఏఈలు, ఎంపీడీవోలు, ఏపీఎంలు ,ఎస్ సి ఆర్ పి లు వివో లు తదితరులు పాల్గొన్నారు.

## ఆరూరు గ్రామంలో సొంత నిధులతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించిన .



- వలిగొండ జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి.

**హైదరాబాద్ పెన్ పవర్:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని.

ఆరూరు గ్రామంలో వలిగొండ జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి ఆధ్వర్యంలో.

డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి ప్రముఖ డాక్టర్ శ్రీనివాసులు మరియు వైద్య బృందం సౌజన్యంతో. ఉచిత సమగ్ర కంటి తనిఖీ వైద్య శిబిరాన్ని ప్రారంభించినారు. వాకిటి పద్మ అనంతరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.

ఇలాంటి సేవా కార్యక్రమాలు అరూరు గ్రామంలో చాలా నిర్వహించినానని. కంటి సమస్య వలన అనేక మంది బాధపడుతున్నారని.

వారికి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించాలని చాలా రోజుల నుండి ప్రయత్నం చేస్తున్నానని.

ఈరోజు అవకాశం వచ్చినందుకు నాకు ఆనందంగా ఉన్నదని . కళ్ళద్దాలు నేను సొంతంగా ఇప్పిస్తున్నానని మాట్లాడినారు.. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య విశిష్ట అతిధులు జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు సి ఎన్ నరసింహారెడ్డి. గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ .ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు బిక్షపతి .బాలరాజు కొప్పుల మధు. వైద్య సిబ్బంది సాయి రత్న తేజ పాల్గొన్నారు.

## నూతన చట్టాలను ఎవరు ఉల్లంఘించొద్దు

- ఇల్లందు లో విస్తృతంగా వాహనాల తనిఖీ చేసిన పోలీసులు



**హైదరాబాద్ పెన్ పవర్:**ఇల్లందు డిఎస్పి ఎన్ .చంద్ర భాను కొత్త చట్టాల అమల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని జగదాంబ సెంటర్ లో కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్, ఆదేశానుసారం డిఎస్పి చంద్ర భాను, సిఐ బత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీల కార్యక్రమం చేపట్టారు. వాహనాలకు నెంబర్ ప్లేట్ లేని వాటికి అదేవిధంగా లైసెన్స్ ఇన్సూరెన్స్ లేని వాటిని తనిఖీ చేయడం జరిగింది. వారికి కౌన్సిలింగ్ తో పాటు పలు జాగ్రత్తలు చెప్పారు. నెంబర్ ప్లేట్ లేని వెహికల్ కు జరిమానా విధించడం జరిగింది. నెంబర్ ప్లేట్ పెట్టిన తర్వాతనే వెహికల్స్ పంపించడం జరుగుతుంది. నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్టరీత్యా నేరమని హెచ్చరించారువాహనదారులకు కౌన్సిలింగ్ తో పాటు సైబర్ నేరాలు పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై సందీప్, ఏఎస్ఐల తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# 6 వేల పెన్షన్ పెంపు పై జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేత.



- రంగారెడ్డి జిల్లా ఎన్పి ఆర్డి కమిటీ సభ్యులు
- పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెన్షన్ పెంచాలని రంగారెడ్డి జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ శశాంక్ కు వినతి పత్రం అందజేశారు.

**హైదరాబాద్ పెన్ పవర్:**వినతి పత్రంలో పొందుపరిచిన అంశాలు...కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ 300 రూపాయల నుండి 3000లకు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ 6000 లకు పెంచాలని విజ్ఞప్తి చేస్తుంది. 2011నుండి కేంద్ర ప్రభుత్వం వాటా పెన్షన్లలో కేవలం 300 రూపాయలు మాత్రమే ఉంది. ధరల పెరుగుదలకు అనుగుణంగా పెన్షన్ పెంచాలి. ధరల పెరుగుదల సూచి ఇండెక్స్ కు పెన్షన్స్ ను అనుసంధానం చేయాలి. ప్రస్తుతం కేంద్రం ఇస్తున్న పెన్షన్ వాటాను 3000 లకు పెంచాలని ఎన్పి ఆర్డి డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచి వెంటనే అమలు చేయాలన్నారు. 2024 జనవరి నుండే పెరిగిన పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి 7నెలలు గడుస్తుంది. పెన్షన్స్ పెంపు కోసం 44,49,767 మంది లబ్దిదారులు ఎదురు చూస్తున్నారు. కొత్త దరఖాస్తు చేసిన 24.84 లక్షల మందికి ఇప్పటికి పెన్షన్ మంజూరు కాలేదు. 2014 రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్స్ మంజూరుకు ఆదాయ పరిమితి విధిస్తూ జీవో 17ను విడుదల చేసింది. దీన్ని వెంటనే రద్దు చేయాలి. 2015 కంటే ముందు సదరం సర్టిఫికెట్ పొందిన వారి ఆన్లైన్లో ప్రింట్ తీసుకునే అవకాశం లేదు. 2015 కంటే ముందు ఇచ్చిన సదరం సర్టిఫికెట్స్ లను ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించాలి.ప్రభుత్వం శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల గుర్తింపు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి.ప్రతి నెల 5వ తేదీలోపు పెన్షన్స్ పంపిణి చేసే విదంగా చర్యలు తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న మహిళా శక్తి క్యాంటిన్లలో వికలాంగులకు 5 శాతం కేటాయించే విదంగా చర్యలు తీసుకోవాలి. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలావేన్స్ కోసం లబ్దిదారుల గుర్తింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని పలు అంశాలను మెమోరండం లిఖితపూర్వకంగా అందజేశారు. త్వరితగతిన పెన్షన్ పెంపు పై నిర్ణయం తీసుకుని అమలయ్యేలా చూడాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆశన్న గారి భుజంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కొని రాజు , జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా కోశాధికారి దేవరంపల్లి రాజశేఖర్ గౌడ్, షాద్నగర్ డివిజన్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డీసీహెచ్ఎస్ గా భాద్యతలు స్వీకరించిన డా రాజశేఖర్ గౌడ్



**హైకోర్టు ఆదేశాలతో ఉత్తర్వులు జారీ చేసిన కమిషనర్**

**హైదరాబాద్ పెన్ పవర్:**ఖమ్మం వైద్య విధాన పరిషత్ జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారిగా డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ను కొనసాగించాలంటూ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత ఏడాది ఆగస్టులో రాజశేఖర్ గౌడ్ డీసీహెచ్ఎస్ బాధ్యతలు చేపట్టారు. అయితే అప్పటి వరకు జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ గా, జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారిగా (డీసీహెచ్ఎస్) డాక్టర్ బి. వెంకటేశ్వర్లు కొనసాగుతున్నారు. డీసీహెచ్ఎస్ గా అప్పటి ప్రభుత్వం డాక్టర్ రాజశేఖర్ నియమించగా బి. వెంకటేశ్వర్లు కోర్టుకు వెళ్లి తన పదవిని కొనసాగిస్తూ ఉత్తర్వులు తీసుకొచ్చారు. అప్పటి నుంచి డాక్టర్ బి. వెంకటేశ్వర్లు కొనసాగుతున్నారు. ఇటీవలె ఆయన నియామకాన్ని చాలెంజ్ చేస్తూ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ హైకోర్టు డివిజన్ బెంచ్ ను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో డాక్టర్ రాజశేఖర్ ను డీసీహెచ్ఎస్ కొనసాగించాలంటూ హైకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో నిన్న కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు . ఈ సందర్భంగా నూతనంగా భాద్యతలు స్వీకరించిన డా రాజశేఖర్ గౌడ్ ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురి దయాకర్ రెడ్డి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు

## విద్యాసంస్థల బంద్ కు పిలుపునిచ్చిన పి డి ఎస్ యు, పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్..



**హైదరాబాద్ పెన్ పవర్:** నీట్ పరీక్షను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని,నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని అధికారులపై చర్యలు తీసుకోవాలని నీట్ పేపర్ లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలని రేపు దేశవ్యాప్తంగా కేజీ టు పీజీ దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్టు వివిధ విద్యార్థి యువజన సంఘాల నాయకులు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో పి డి ఎస్ యు, పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ జిల్లా నాయకులు ఆర్ ఉదయ్ మాట్లాడుతూ కేంద్రంలో లక్షల రూపాయలకు నీట్ పరీక్ష పత్రాలు లీకేజి చేసి ఇరవై నాలుగు లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ఎన్టీఏ చెలగాటం ఆడిందని, దేశవ్యాప్త ఆందోళనలు జరుగుతున్నప్పటికీ దేశ ప్రధాని ఇప్పటి వరకు స్పందించలేదని మండిపడ్డారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో సుమారు డెబ్బై పరీక్ష,ప్రవేశ పరీక్షల పేపర్స్ లీకేజీ అయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మరియు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పరీక్ష నిర్వహణలో విఫలం చెందిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు విద్యార్థులకు బహిరంగ క్షమపణ చెప్పాలన్నారు. నీట్ నిర్వహణంలో వివాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులు కోరుతున్నట్లు నీట్ పరీక్షను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని కోచింగ్ సెంటర్లు పేరుతో కన్సల్టెన్సీల పేరుతో పేపర్ లికేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అమనుమతులు రద్దు చేసి పేపర్ లీకేజీ కి పాల్పడిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేసి , నీట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జులై 4న జరిగే దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ కు ప్రైవేట్ విద్య సంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు స్వచ్ఛందంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# మండల ప్రజలు ఎంపిటిసి ల సహకారానికి ధన్యవాదాలు

- పదవీవిరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో
- ఎంపీపీ పార్వతి కొండ నాయక్






హైదరాబాద్ పెన్ పవర్:ప్రజలు ఎంపీటీసీల సహకారంతోనే ఐదేళ్లు ఎంపీపీ పదవిలో కొనసాగానని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ఎంపీపీ పార్వతి కొండా నాయక్ అన్నారు. మరంపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రజా ప్రతినిధుల, వివిధ రాజకీయ పార్టీల నాయకుల మరియు వివిధ శాఖల అధికారుల మధ్యన ఎంపీపీ గా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంపీపీ పార్వతి కొండా నాయక్ ని తోటి ఎంపీటీసీ లను ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీలు, సీనియర్ నాయకులు ఈ సందర్భంగా వారు చేసిన అభివృద్ధిని, గుర్తు చేసుకుంటూ కొనియాడారు. ఎంపీపి మరంపల్లి మండల ప్రజాపరిషత్ విధులను సక్రమంగా నిర్వహించి అభివృద్ధికి తోడ్పడ్డారని పార్వతి కొండా నాయక్ దంపతుల ఇరువురికి మండల ప్రజా ప్రతినిధులుగా సేవలు అందించడం అదృష్టమని, అందరికీ ఈ అవకాశం రాదని కొందరికే వస్తుందని తెలిపారు. ఎంపీపీ లుగా పార్వతి, కొండా నాయకులు పనిచేసిన కాలాలలో అవినీతికి ఆస్కారం లేకుండా మంచి పాలన అందించారని రాజకీయ నాయకులు అధికారులు అన్నారు.
ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎంపీపీ పదవి ఐదు సంవత్సరాలు ప్రజలకు చేరువగా ప్రతి ఒక్కరికి సేవలందించానని ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించానని, ప్రభుత్వం అందించిన ప్రతి సంక్షేమ పథకాన్ని పేద , బడుగు బలహీన వర్గాలకు చేరవేశానని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామని రాజకీయ జీవితంలో పదవులు వస్తుంటాయి పోతుంటాయి పదవులు శాశ్వతం కాదని, పదవి ఉన్నా లేకపోయినా ప్రజలకు ప్రజాసేవ చేయటం కోసమే రాజకీయాల్లో వచ్చామని, మునుముందు ప్రజా సేవలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తామనీ
ఈ ఐదు సంవత్సరాల కాలంలో మా తోటి ఎంపీటీసీలు మాకు సాయసహకారాలు అందించి అభివృద్ధిలో సహకరించిన ప్రతి ఎంపీటీసీ కి అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.తమ రాజకీయ జీవితమే ప్రజాసేవకే అంకితం అని ఎంపీపీ పార్వతి కొండ నాయక్ తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ శాఖల అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, జర్నలిస్టులు,శాలువాలతో, బొకే లతో, పూల మాలతో, ఘనంగా సన్మానించారు.ఇట్టి కార్యక్రమంలో వివిధ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, వివిధ శాఖల అధికారులు, పార్టీ సీనియర్ నాయకులు,, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బీసీలకు మంత్రి పదవు ఎక్కడ

- ఎంబీసీ ప్రత్యేక మంత్రి పదవి ఏమాయె
- 42% బీసీ రిజర్వేషన్ ఏమైంది
- నిరుద్యోగుల 2 లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయి
- 23000 మంది బీసీ ప్రజాప్రతినిధుల మాట ఏమాయె
- కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఎక్కడ అనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ అడిగిన
- మీడియా సమావేశంలో బీసీ జనసభ అధ్యక్షులు రాజారామ్ యాదవ్ డిమాండ్



హైదరాబాద్ పెన్ పవర్:అయ్యా రేవంత్ రెడ్డి మీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఎక్కడ పోయింది, మరియు బీసీ కులగనగా ఎక్కడికి వెళ్ళింది,బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఆటకెక్కిందని, కులగణన ప్రకారంగా 23,000 మంది ప్రజా ప్రతినిధులు ఎక్కడ, బీసీలకు ఇస్తానన్న మంత్రి పదవులు ఎక్కడ, ఎంబీసీలకు ఇస్తానన్న ప్రత్యేక మంత్రి పదవి ఎక్కడ, సంవత్సర కాలంలో మీరిస్తామన్నా రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ, నిరుద్యోగుల ఉద్యోగాల కల్పనకై మీ విధి విధానాలు ఏంటని ఒకప్పటి ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ అధ్యక్షులు ప్రస్తుత బీసీ జన సభ అధ్యక్షులు రాజారామ్ యాదవ్ ప్రశ్నించారు.
బుధవారం రోజు జరిగిన మీడియా సమావేశంలో బీసీ జన సభ అధ్యక్షులు రాజారామ్ యాదవ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కామారెడ్డి లో ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ద రామయ్య ను అక్కడికి తీసుకు వచ్చినప్పుడు మూడు అంశాల మీద మాటిచ్చారని వాటిలో మొదటి అంశముగా బీసీ కులగణన చేస్తానని 23,000 మందిని బీసీ ప్రజాప్రతినిధులుగా చేస్తానని రెండవ అంశముగా బీసీలకు మంత్రివర్గంలో పెద్ద పదవులు కల్పిస్తానని మూడో వంశముగా బీసీలకు ఐదు సంవత్సరాలకు గాను ప్రతి సంవత్సరం 20వేల కోట్లు బడ్జెట్ ఏర్పాటు చేస్తానని ఐదు సంవత్సరాలకు లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ ఇస్తానని ఎలక్షన్ మీటింగ్ లో తెలిపారు. కానీ ఇప్పటివరకు మీరు మొన్నటి బడ్జెట్ లో కేవలం ఎనిమిది వేల కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. మోసపూరిత మాటలతో ద్వంద్వ వైఖరి అవలంబిస్తూ బీసీలను మోసం చేస్తూ కేవలం రెండు మంత్రి పదవులు మాత్రమే ఇచ్చారని, బీసీలకు అమలు చేస్తానన్న 42 శాతం రిజర్వేషన్ ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. అదేవిధంగా సంవత్సర కాలంలో రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని ఒక్క ఉద్యోగం కూడా ప్రకటించకుండా 7 నెలల కాలయాపన చేశారని తెలిపారు. గత ప్రభుత్వం ఉద్యోగాలు కల్పనలో భాగంగా పరీక్షలు నిర్వహిస్తే మీరు కేవలం అపాయింట్మెంట్ లెటర్ ఇచ్చి 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పుకుంటున్నారు ఇది ఎంతవరకు సమంజసం అని మీడియా ముఖంగా ప్రశ్నించారు. తెలంగాణ ఎజెండా అయినా నిరుద్యోగ సమస్యల కొరకై మీరు ఏమి విధివిధానాలు అవలంబిస్తున్నారు తెలియజేయాలని మెగా డీఎస్సీ ని నిర్వహించాలని రెండు లక్షల ఉద్యోగాలు కాకుండా కనీసం ఇప్పుడున్న పరిస్థితులలో నిరుద్యోగులకు కచ్చితంగా 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. 25000 ఉద్యోగాలు డియేస్సి ద్వారా మిగతా ఉద్యోగాలు గ్రూప్ 2, గ్రూప్ 3 ద్వారా మరియు గ్రూప్ 1 లో 1:50 కాకుండా 1:100 చేయాలనీ కోరారు. కాంగ్రెస్ లోనే రెండు ఎజెండాలు ఉన్నాయని ఒకవైపు రాహుల్ గాంధీ కుల గణన చేస్తామని చెబుతుంటే మరోవైపు రేవంత్ రెడ్డి కాలయాపన చేస్తూ కులగణన విషయాన్ని బీసీలు మైమరిచే విధంగా ఇతరులతో హైకోర్టులో కేసులు వేయించి తద్వారా నేనేమీ చేయలేని పరిస్థితుల్లో ఉన్నాను కాబట్టి ఎలక్షన్లు నిర్వహించడం అనివార్యమని చెప్పి ఎలక్షన్ కు వెళ్లే విధంగా ఉన్న సమాచారమని రాజారాం వెల్లడించారు. తన సొంత పార్టీలోని మనుషులకు ఏదైనా జరిగితే ఆగ మేఘాల మీద ఢిల్లీకి వెళ్లి ఆ సమస్యలను పూర్తి చేయడానికి చూపించే అంత శ్రద్ధ నిరుద్యోగ విషయంలో ఎందుకు చూపించడం లేదని ఈ సందర్భంగా ప్రశ్నించారు. మీ పార్టీ వ్యక్తులైన జీవన్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి జానారెడ్డి లకు ఏదైనా సమస్యలు వస్తే చూపించే శ్రద్ధ బీసీ డిక్లరేషన్ పై లేదని, 42 శాతం రిజర్వేషన్ పైన లేదని, నిరుద్యోగ సమస్య పైన లేదని, రాష్ట్ర ప్రజలపై లేదని విమర్శించారు. ఆరు నెలల్లో చేస్తామన్నా సమగ్ర కులగణన ఈ రోజు వరకు అమలు కాలేదని ఇది కాలయాపన కాదా అని ప్రశ్నించారు. దీని కోసమై ఇంతకుముందే మేము మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించామని రేపు జరగబోయే నిరుద్యోగుల ధర్నా పబ్లిక్ సర్వీస్ కమిషన్ ముట్టడి కార్యక్రమాల్లో కూడా నిరుద్యోగులకు సపోర్టుగా ఉంటామని తద్వారా జరగబోయే ఎలాంటి నష్టానికైనా మీరే బాధ్యులని ఈ సందర్భంగా తెలియజేశారు. కడుపులో కత్తులు పెట్టుకుని కూర్చొని బీసీలను మోసం చేస్తున్నారని ఈ సందర్భంగా విమర్శించారు. ఇంత పెద్ద ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చొని బీసీలకు నష్టం చేసే మీకు వచ్చేది ఏమీ లేదని తద్వారా మీరు సాధించేది ఏమీ లేదని ఇప్పటికైనా మీరు ఇచ్చిన మాట పై నిలబడాలని పేర్కొన్నారు. తెలంగాణ పోరాటాల పురిటి గడ్డని ఎంతోమంది అమరవీరుల ద్వారా సాధించుకున్న తెలంగాణ పోరాటంలో దొడ్డి కొమరయ్య, సవాయి పాపన్న, కొమరం భీమ్, బెల్లి లలిత అక్క, సాంబశివుడు, మలిదశ ఉద్యమంలో శ్రీకాంత్ చారి లాంటి వాళ్లు పోరాడితెలంగాణ సాధించామని మీరు ఇచ్చిన మాటపై నిలబడకుంటే మేము కూడా ఉద్యమం ద్వారా మా హక్కులను కాపాడుకుంటామని తెలియజేశారు. మీరు ఎలక్షన్ లప్పుడు రాహుల్ గాంధీని తీసుకువచ్చి హైదరాబాదులోని ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద అశోక్ నగర్ చౌరస్తాలో అందరికీ చాయ్ తాగించి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని మీరు ఆడిగిన నాటకాలన్ని మేమింకా మర్చిపోలేదని ఇప్పటికైనా మీరు తగు విధి విధానాలు రూపొందించి బిసి డిక్లరేషన్ ప్రకారంగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, బీసీ కులగణన చేయాలని, బీసీలకు మంత్రి పదవులు ఇవ్వాలని, ఎంబిసి లకు ప్రత్యేక మంత్రి పదవి ఇవ్వాలని, మీరు ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని రాజారామ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజారామ్ తో పాటు రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజ వరప్రసాద్ మరియు అడ్వకేట్ జేఏసీ సభ్యులు గోవర్ధన్ మరియు బిసి జనసభ మహా నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని కలిసిన ఆదివాసీ ఇంజనీర్

హైదరాబాద్ పెన్ పవర్:టేకులపల్లి మండలం కొప్పురాయి పంచాయితీ ఒడ్డుగూడెం గ్రామం నికి చెందిన పునేం బస్వరావు తమిళనాడు చెన్నై లో ని ఎన్ ఎల్ సి ఇండియా లిమిటెడ్ కంపెనీ లో ఇంజనీర్ గా జాబ్ చేస్తున్నారు. తమ కంపెనీ ఆధ్వర్యంలో మంగళవారం డిల్లీ లో
కేంద్ర గనులశాఖ మంత్రి కిషన్ రెడ్డి ని మర్యాద పూర్వంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు . మరియు టేకులపల్లి మండలం లోని సొంత గ్రామా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వారికీ తెలియజేయటం జరిగింది. బస్వ రావు
కొప్పురాయి మాజీ సర్పంచ్ పునేం, కృష్ణమూర్తి కుమారుడు అవ్వడం తో గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్నసమస్యలు కేంద్ర మంత్రి దృష్టి కి తీసుకెళ్లడం తో కొప్పురాయి పంచాయితీ యూత్ మరియు ఒడ్డుగూడెం గ్రామ ప్రజలు ధన్యవాదాలు బస్వరావు కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు

